# ఇష్టంలేకపోయినా మనుషుల్ని భరించే మనస్తత్వం అతనికి మంచిచేసిందా?

# హ్యాట్రిక్

కాళిదాస్ కథ

అటెండెన్సు రిజిష్టర్లో సంతకం చేసి వెనక్కి తిరిగేసరికి జ్యోత్స్న నిలబడుంది.

"మీ పెన్నోసారివ్వండి, నేనూ ఇనిషియల్ వెయ్యాలి" అంది.

పెన్ను తిరిగిస్తూ "నిన్న మీకో అయిదొందలు కావాలనడిగారు కదూ?" అంది.

"అవును. కానీ మిమ్మల్ని కాదే అడిగింది, శ్రీనివాస్ నడిగాను" అన్నాను. విస్తుపోతూ.

ఆ ఆఫీసుకి నేను కొత్తగా వో వారం క్రితమే రిపోర్ట్ చేసాను. శ్రీనివాస్‌తో నాకు పూర్వ పరిచయం వుండటంతో అతన్నడిగాను. ఆశ్చర్యం వేసింది. ఈ ఆఫీసులో వార్తలింత షార్ట్‌టైంలో ఒకళ్లనించీ ఒకళ్లకి చేరతాయని తెలిసి.

నా ఆలోచన్లు పసికట్టినట్టు అందామె.

"నాకెవరూ చెప్పలేదు లెండి. నిన్న శ్రీనివాస్‌తో మీరు మాట్లాడుతున్నప్పుడు నేనా దోవన వెళ్తున్నాను, మీరు నన్ను గమనించలేదు"

హమ్మయ్య. నడి వేసవిలో వానజల్లు కురిసినట్టనిపించింది. అంత తక్కువ సమయంలో నా గురించి అందరూ చెప్పుకోవడం నాకు ఎంబరాసింగ్‌గా వుంటుంది.

"ఇంతకీ, మీకు డబ్బెందుకు కావాలో చెప్పలేదు".

"ఏముంది మామూలే కదా. ప్రతి నెలా నాన్నకి పంపించే డబ్బు, రేః అకస్మాత్ బదిలీ మూలంగా కుదర్లేదు. అన్యమైనా పంపుదామని తెలిసిన వాడే కదా శ్రీనివాస్ ని అడిగాను" నా సమాధానం మరే



విస్తృతంగా, వో సంజాయిషీలాగా అనిపించింది నాకే.

కాని జ్యోత్స్న ముఖంలో ఏదో వుంది. ఎదుటి మనిషిలోని హెజిటేషన్‌ని చటుక్కున పోగొడుతుంది. ఒక స్నేహ భావం, ఒక ఆత్మీయత తటాయిన అల్లుకుంటాయి ఆమె అంది.

“శ్రీనివాస్ దగ్గర అంత డబ్బు

వుండదు. మీకు డబ్బు దొరికే చోటు చెబుతాను. మిమ్మల్ని చూస్తే మంచివాళ్లలా వున్నారు. చెప్ప బుద్దేస్తుంది. మీకు రామారావుగారు పరిచయమయ్యారు కదా, ఆయన దగ్గర దొరుకుతుంది''.

''ఆయన నాకెందుకిస్తాడు? మీరు చెప్తారా?''

''నేను చెప్తే అసలివ్వడు. మీరే అడగాలి. కాకపోతే వో అబద్ధం చెప్పాలి. డబ్బు మీ నాన్నకి పంపించడానికనీ, మీ అమ్మమ్మకి మందులకనీ చెప్తే యివ్వడతను. రాత్రి పేకాట్లో పోయింది. అప్పు పెట్టి ఆడాను. తిరిగివ్వాలి అని చెప్పండి. ఇస్తాడు''.

నడకరాని పిల్లవాడ్ని చెయ్యి పట్టుకుని చెరువులోకి తీసుకు వెళ్తున్నట్టనిపించింది ఆవిడ మాటలు వింటే నాకు.

అదే అన్నానావిడతో.

''లేనిపోని రిస్కులన్నీ దేనికండీ, అలవాట్లేని ఔపోశన''. గలగలా నవ్వేసింది.

''అంత భయపడిపోతే ఎలాగండీ బాబు. అతని నమ్మకం అతన్ది.

అమ్మలకోసం, నాన్నల కోసం డబ్బు పంపించేవాళ్లు అప్పుచేస్తే తిరిగివ్వాలంటే వాళ్ల జీతాల్లోంచే యివ్వాలి. అలాక్కాకుండా పేకాటకి, రేసులకీ తగలేసే వాళ్లయితే వాళ్లకి డబ్బు రొటేట్ చెయ్యగల నేర్పరితనం వుంటుంది. ఆ నేర్పరితనంతో వాళ్ళు ఎప్పుడడిగితే అప్పుడు తిరిగిచ్చేయగలరు. అతని సిద్ధాంతం తప్పని ఆతనికింత వరకూ ఋజువవలేదు. మీరు చెయ్యరనే నా నమ్మకం. అంటే మీరు పేకాడతారని కాదు. డబ్బు తిరిగిస్తారని''.

అంతసేపు నాకోసం వెచ్చించినందుకే నా ఆమె మాట నాకు వినాలనిపించింది.

ఫలితమే రామారావు దగ్గరికి వెళ్లడం.

జ్యోత్స్న చెప్పించాంట్లో అక్షరం కూడా తేడాలేదు.

''నీ మొహం చూసి నువ్వు వేరే అనుకున్నానోయ్. నువ్వు మాలో వొకడివేనన్న మాట'' అన్నాడు వికృతంగా నవ్వుతూ.

సానికొంపల్లో కొత్తగా చేరినమ్మాయిని చూసి 'దొరసాని' నవ్వినట్టుంది.

ఎరక్కపోయి వచ్చి ఇరుక్కుంటున్నానా అనిపించింది కాని, తప్పదుకదా అనుకున్నాను.

''అంచవర్లో నేనే నీ దగ్గరకొచ్చి డబ్బిస్తాను. వెళ్లి పనిచూసుకో'' అన్నాడు రామారావు.

గెలిచానో, వోడిపోయానో, పర్పస్ తీరినందుకు నవ్వుకోవాలో, విజ్ఞత కోల్పోయి అబద్ధాలు మొదలు పెట్టినందుకు ఏడ్వాలో తెలీని స్థితిలో సీట్లోకొచ్చి కూలబడ్డాను.

అలవాటు లేకపోవడాన్నేమో, ఆ స్వల్ప విషయమే నా మస్తిష్కాన్ని పూర్తిగా నింపేసింది.

మనుషులూ, ఋజు ప్రవర్తనకి 'జీవిత పరీక్షల్లో' నెగెటివ్ మార్కులు వేయడం, అవకాశ అవసర వాదం ఎగరేసిన జెండా గాలిలో నిర్భయంగా రెపరెపలాడటం... ఏవో పిచ్చిపిచ్చి ఆలోచన్లు బుద్ధిని వో తిప్పుతిప్పి, వో వూపు వూపినట్టుగా అనిపించింది.

నన్ను నేను సంబాళించుకునే సరికి చాలా సమయం పట్టింది.

చివరికి చూడవల్సిన ఫైళ్ల వేపు చెయ్యి చాపాను.

ఫైళ్లు ఒకటి తర్వాత ఒకటి 'ఇన్ ట్రే'లోంచి 'ఔట్ ట్రే'లోకి వెళ్తానే వున్నాయి కాని, మెదడుకి తగిల్న ఏ చిన్నగాయం... దీన్ని అనుభవమంటారని తర్వాత తెలుసుకున్నాను. కొద్దిగానే అయితే నేమి సలుపుతూనే వుంది.

పన్నెండు గంటలు కావొస్తుండగా 'టీ బాబు' వచ్చాడు. లేచి టాయిలెట్ కి వెళ్లి మొహం కడుక్కుని వచ్చేసరికి టేబుల్ కివతల వేపు వెంగళ్రాయుడూ, టేబుల్ మీద రెండు టీ కప్పులూ కనిపించాయి.

నాకాశ్చర్యం వేసింది. వెంగళ్రాయుడికి నా సీటుతో పనేం వుండదు.

అతని డీలింగ్సన్నీ వేరే వాళ్లతోనే సరిపో తాయి. ఆఫీసుకి పాత కావడంతో వచ్చిన రోజే పరిచయం చేసారు. దాదాపు రోజూ వస్తాడనిపిస్తుంది. తెలీని వాళ్లెవరన్నా చూస్తే మా స్టాఫేమో అనుకుంటారు.

"ఏంటి సార్, టీ చల్లారి పోతుంటే ఎక్కడికెళ్ళారు మీరు?" అనడిగాడు నేను విష్ చేసే లోపలే.

నవ్వుతూ 'టీ తీస్కోండి' అన్నాను. లోపల మాత్రం "పని చెడగొట్టడానికి కాకపోతే ఎందుకిప్పుడీయనిక్కడ" అనుకు న్నాను.

ఫర్ ఎ స్టార్టర్ అన్నట్టుగా "కొత్తగా వచ్చారు కదా యిక్కడికి, ఇల్లు దొరికిందా?' ' అన్నాడు.

తలూపాను, సమాధానం మాటల్లో చెప్పటానికి టీ కప్పు అడ్డం వస్తుందన్నట్టు నటిస్తూ.


వదుల్తాడా, నా పిచ్చిగాని.

"ఏ పేట?"

చెప్పాను.

"అరె, మా పేటే, ఎవరింట్లో?"

చెప్పక తప్పలేదు.



"ఆ యిల్లా, పసుప్పచ్చ డాబా కదూ. ఏ పోర్షనిచ్చారు. వెనకాల పెంకుల్దా, పక్కదా?".

"పైదండీ. పైన రూము" ఫైలొకటి అర్జంటున్నట్టుగా తీస్తూ అన్నాను.

"రూమా, అంటే మీరు బాచిలరన్న మాట... హిహిహి" అన్నాడు.

బ్రహ్మచారిగా వుండటంలో ఏం తప్పుందో నాకర్థం గాలేదు.

"నేనూ వొకప్పుడు నీలాగానే బ్రహ్మచారిగానే వుండే వాణ్ణాయ్" అన్నాడు. ఇంకా బాగా పాతపాత రోజుల్లో కోతిలాగా వుండే వాళ్లం మనమిద్దరమూనూ అనాలనిపించింది. అన్లేదు. భయంవేసి కాదు. జాలేసి. అతను యిప్పుడూ అలానే వున్నాడు మాట్టానికి.

ఆ ఆలోచన వచ్చేసరికి పరీక్షగా చూడా లనిపించిందాయన్ని.

దగ్గర దగ్గర యాభై ఏళ్లుంటాయి. స్థూలకాయుడు. తల మీద సగానికి పైగా వెంట్రుకల్లేవు. ఆ వెనకాతల వున్నవి కూడా నాలుగు తెల్లపీచులు. కళ్లకి లావుపాటి నల్ల కళ్లజోడు. నీడనకూడా తియ్యడెందుకనో. పోన్లే. కంజెంక్టివైటిసేదేనా వుందేమో. పళ్లన్నీ (చాలా వరకు) పీకేయించుకోవడమో, వూడిపోవడమో జరిగింది లావుంది. దవడలు లోపలికి పీక్కుపోయి వున్నాయి. నవ్వుతుంటే మూతి వంకర్లు తిరిగి, యిందాక నేను చెప్పానే ఆ వర్ణనకి దీటుగా వుంది.

ఆయన మాట్లాడుతునే వున్నట్టున్నాడు నేనే ఎటో వెళ్లిపోయినట్టుంది.

తేరుకునేసరికి ఆయన బల్లమీద అరచేత్తో కొడుతున్నాడు నన్ను 'ఇహలోకం' లోకి తీసుకువచ్చే ప్రయత్నంగా.

"అ చెప్పండి సార్" అన్నాను కంగారుగా.

"ఇంత చిన్న వయసులో పరధ్యానం ఏంటయ్యా నీకు? చెప్పేదేం లేదు కాని, టీ కుర్రాడు వచ్చాడు డబ్బులివ్వు" అన్నాడు.

"ఇదొకటా?" అనుకుంటూనే చిల్లర తీసిచ్చాను.

కప్పులు తీసుకుని టీ కుర్రవాడు వెళ్లిపోయ్యాడు.

తెరచివుంచిన ఫైలు తీసి పక్కన పడేసి మరో ఫైలందుకున్నాను. ఏదో ఒక సాకు. బిజీగా వున్నట్టు కనపడాలిగా. లేకపోతే కదిలేలాలేడీ నాయుడు బావ.

నేను ఫైలు తీస్తుంటే ఆయన ఆఫీసు బాయ్ ని కేకేసి మంచినీళ్లు తెప్పించుకున్నాడు. నాక్కావాలంటే నేనే లేచి వెళ్లి తాగాలి.

మంచినీళ్ల గ్లాసు తిరిగి ఆఫీస్ బాయ్ కిచ్చేస్తూ "ఏవయ్యా, మానేసావా రోజూ వెళ్తునే వున్నావా?" అన్నాడు.

ఎక్కడికో నాకర్థం కాలేదు. కుతూహలం ఒక్కసారి మనిషి చెవులకి శాపంలాగా పరిణమిస్తుంది.

నావేపు తిరిగాడు వెంగళ్నాయుడు, ఆఫీస్ బాయ్ రాజు నవ్వేసి వెళ్లిపోగానే.

"రాజు మంచి రసికుడయ్యా. సాయంత్రం ఎనిమిది దాటడం ఆలస్యం కిళ్లీ బిగించి హనుమాయమ్మ కంపెనీ దగ్గర చేరతాడు. ఏ 'అపరాత్రి'కో మళ్లీ

తిరిగి రూంకెళ్లడం. ఏడు రాకపోతే ఏడ్చేవాళ్లున్నారయ్యా అక్కడ'' అన్నాడు.

ఈయనకెలా తెలుసు. ఎప్పుడేనా వెళ్లి జుత్తుకి రంగు వేయించుకుంటాడేమో.

నా జోక్‌కి నేనే నవ్వుకోబోతుండగా వో బాంబు పేల్చాడు.

''నీకా అవసరం లేదులేవయ్యా. మీ ఎదురు మేడమీదేగా సావిత్రి వుంది'' అన్నాడు.

నన్ను ఇరిటేట్ చెయ్యాలనా, నా భావం, ఉద్దేశ్యం ఏమై వుంటుందో తెల్సుకోవాలనా యితని ప్రయత్నం... అర్థం కాలేదు

నన్ను నేనే ఆశ్చర్యపరుచుకునే విధంగా నేను ప్రశ్నించాను.

''ఉంటే?''

''ఉంటే?'' ఏమిటయ్యా బాబూ? అడక్కుండానే వరాలిచ్చే దేవతకదయ్యా సావిత్రంటే? మహా పతివ్రత పేరు పెట్టుకుంది కదాని జంకేవు. దేనికదే చూసినా, మొత్తంగా కలిపి చూసినా, విడివిడిగా జమిలిగా మేనకే కదయ్యా సావిత్రి. విశ్వామిత్రా?'' అన్నాడు. ఆ ఆలోచనకో, మరేమో ముందుకు వంగి చెప్తున్నవాడు కాస్తా వీపుని తీస్కెళ్లి కుర్చీ బాక్ రెస్ట్‌కేసి ఢణేల్‌మని గుద్ది, కొంచెంలో పడిపోబోయి తప్పించుకున్నాడు.

రాస్కెల్. కేవలం యితని మొహం చూసినంత మాత్రానే తనకెందుకంత వికారం కలగాలి అని యిందాకట్నుంచీ మనసులోనే ప్రశ్నలు వేస్కుంటున్నాను. వీడి మొహం వీడి మెదడుకి సరైన సూచిక.

సావిత్రి ఎవరో కాదు. నాకు కాలేజ్‌లో క్లాస్‌మేట్. ఇక్కడ కాలేజీలో లెక్చరర్. ఘాటుగా సమాధానం చెప్పబోయాను.

ఇంతలో ఎవరో వస్తున్న అలికిడికి తలతిప్పి చూడరానిదేదో చూసినట్టు కంగారుగా పంచె సర్దుకుంటూ లేచి వెళ్లిపోయాడు వెంగళ్ళాయుడు 'వస్తా'నసైనా చెప్పకుండా.

## బాకీ!



అప్పారావు సుబ్బారావుని కోపంగా అడిగాడు.

''నీ చుట్టూ ఇంతకాలంగా తిరుగుతున్నా నా బాకీ ఐదు పైసలు కూడా తీర్చలేదు!''

ఛ... ఊరుకోండి సార్!

మీరు నాకు ఇచ్చింది వంద రూపాయలు. ఐదు పైసలు కాదు... మర్చిపోయినట్లున్నారు!''

''....!''

—సాయిగంగాధర్ చామర్తి (విజయవాడ)

అంత భయపెట్టిందేవరా అని డోర్‌వేపు చూసాను.

రామారావు. బహుశా అతన్దగ్గర వాయుదు అప్పు తీస్కున్నాడేమో.

"ఇదిగో నువ్వడిగిన అయిదు వందలు. ఏంటి వెంగళ్నాయుడు బోధిస్తున్నాడు?"

అనేసి సమాధానం కోసం ఎదురు చూడకుండా వెళ్లిపోయాడు.

నేను జ్యోత్స్న వేపు చూసాను. అర్ధరంతంగా నవ్విందామె, నావేపు చూడకుండా టైప్ రైటర్‌లోకి పేపరెక్కిస్తూ.

విరుద్ధ భావాలు మెదడుని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే తల వోసారి గట్టిగా విదిల్చి పన్లో మునిగిపోయాను.

లంచవర్లో జ్యోత్స్న నా సీటు దగ్గరగా వచ్చి నిలబడింది గాని నిండా పన్లో మునిగివుండి తలపైకెత్తి వోసారి నవ్వడంగానీ ఏం మాట్లాడకపోయేసరికి వెళ్లిపోయింది.

సాయంత్రం యింటికి వెళ్లేందుకు బైటికి దారి తీస్తుంటే నాకంటే ముందు మెట్లు దిగుతూ వెంగళ్నాయుడు కనిపించాడు. కూడా ఎవరో వేరే కాంట్రాక్టరు కాబోలు వున్నాడు. వెంగళ్నాయుడు మాటలు వినిపించాయి నాకు.

"ఈ గవర్నమెంటాఫీసుల్లో ఎవరికీ పనుండదయ్యా. ఎవడొచ్చి నాలుగు పోచుకోలు కబుర్లు చెప్తారా అని ఎదురు చూస్తుంటారు. మనకి వర్కు ఏం లేనప్పుడు మంచి కాలక్షేపం" అంటున్నాడు

వారినీ! అనుకుంటుండగా జ్యోత్స్న వచ్చింది వెనకనించి.

"రామారావుగారు డబ్బిచ్చారు లావుంది" అంది.

"చాలా థాంక్స్ మీకు" అన్నాను నాకు తెలీకుండానే.

"అలాక్కాదు. నాకందులో వో వంద రూపాయలివ్వండి. మీకు మళ్లీ యిస్తాను" తప్పేదేవుంది.

ఆఖరు మెట్టుమీద కాలు మోపుతుండగా రామారావు వచ్చి కలిసాడు.

"ఈ నోటు మీద సంతకం పెట్టండి" అంటూ. సంతకం చేసి పెన్ను జేబులో పెట్టుకుంటుండగా అన్నాడు.

"పోనీ, క్లబ్బుకి రాకూడదూ, వో రౌండేద్దాం. నిన్నపోయిన అయిదొందల్తోపాటు ఇవాళింకో వెయ్యి దాకా రావొచ్చునేమో కదా".

తూలి పడిపోయినట్టయింది. దెబ్బ మీద దెబ్బమీద మరో దెబ్బ.

ఆఖరి మెట్టు మీద గనక సరిపోయింది. లేదంటే ఫిజికల్‌గా కూడా తీవ్రమైన గాయాలయ్యేవి.

** ** **

